

# మనం

తూర్పు పశ్చిమ, కృష్ణ జిల్లాలు

బుధవారం 25- 06 - 2025 | 4 పేజీలు



# పేదోడి ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లు



## ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.

## ఆచంటలో అన్న క్యాంటీన్ కు శంకుస్థాపన

**ఆచంట జూన్ 24 మనం న్యూస్ :** పేదవాడికి తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించి వారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ తెలియజేశారు. ఆచంట కచేరి సెంటర్ లో రూ 61 లక్షలతో నిర్మించనున్న అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మంగళవారం ఆయన చేతుల మీదుగా శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని మాట్లాడుతూ పేదలకు సబ్సిడీతో కూడిన నాణ్యమైన భోజనం అన్న క్యాంటీన్ ల ద్వారా అందిస్తున్నామని త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా మరో 60 అన్న క్యాంటీన్ లు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, సిద్ధాంతం డీసీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు దాసిరెడ్డి పుణ్యవతి, తమ్మినీడి పృధ్వి, కేతా మీరయ్య, గొడవర్తి శ్రీరాములు బీరా నరసింహమూర్తి, చిలుకూరి సత్యవతి మన్నే విజయ రాధిక, తాసిల్దార్ జి కనకరాజు ఎంపీడీవో కృష్ణమోహన్, ఆచంట పంచాయతీ సీనియర్ కార్యదర్శి జివిఎస్ఎల్ నరసింహారావు( నాగబాబు), వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సి ఎం, డిప్యూటీ సి ఎం చేతులు మీదుగా అవార్డు



**అమలాపురం జూన్ 24 మనం ప్రతినిధి :** అంతర్వేది బీచ్ నందు నిర్వహించిన వృక్షాసనం భారీ మానవ హారం యోగ నిర్వహణకు సంబంధించి సాధించిన ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ ను ముఖ్యమంత్రి, చంద్ర బాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా అందుకుంటున్న జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, జిల్లా పోలీస్ సూపరిం టెండెంట్ బి కృష్ణారావులు.

# మాజీమంత్రి ఐతే...సమాచారం లేదు..

## టోల్గేట్ వద్ద చెల్లుబోయిన వేణుగోపాల్ కు వాహనం నిలిపివేత.

**ఇంద్రకీలాద్రి జూన్ 24, మనం న్యూస్:** మాజీ మంత్రి వా మాకేం సమాచారం లేదే.. మాజీమంత్రి చెల్లుబోయిన వేణుగోపాల్ కృష్ణ .మంగళవారం విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం టోల్ గేట్ వద్దకు రాగానే ఆయన ఉన్న వాహనా నిలిపివేశారు. కొండపైన వాహనాలు పూర్తిగా నిండిపోయాయని, లిఫ్ట్ మార్గంలో వెళ్లాలని సూచించారు. అమ్మవారి దర్శనానికి కుటుంబ సమేతంగా కారులో కొండపైన ఎంట్రన్స్ సెక్యూరిటీ దగ్గర కారులో దర్శనానికి వెళుతుండగా సెక్యూరిటీ అడ్డుకొని లోపలికి పంపకుండా నిలిపివేశారు. తాను మాజీ మంత్రిని చెప్పినప్పటికీ సెక్యూరిటీ పట్టించుకోలేద ని కొండపైన కార్లు పెట్టడానికి కాళీ లేదంటూ బదులిచ్చారు. దీంతో ఏం చేయాలో అర్థం పరిస్థితిగా అసహనంగా మాజీ మంత్రి అక్కడే కుటుంబ సమేతంగా నిలిచిపోయారు. అప్పుడేలో పట్నుంచిఅమ్మవారి దర్శనం చేసుకుని పలువురు ప్రముఖులు ప్రజా ప్రతినిధులు కారులో బయటికి వస్తున్నప్పటికీ బయట నిలచి ఉన్న మాజీ మంత్రి వేణుగోపాలును ఎవరూ పట్టించుకోలేదు. కనీసం బ్యాటరీ కారునైనా పంపిస్తే తన కుటుంబ సభ్యులు ఆలయం దర్శనం ద్వారం వరకు వెళతారని చెప్పినా ఫలితం లేకపోవడంతో మాజీ మంత్రి వేణుగోపాల్ ఫోన్ చేసుకుంటూ సెక్యూరిటీ గార్డు వద్దే నిలిచిపోయారు.



# మంత్రి నారా లోకేష్ ను కలిసిన కొత్తపేట ఎమ్మెల్యే సత్యానందరావు

## కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని వినతి.



**కొత్తపేట జూన్ 24 మనం న్యూస్.** రాష్ట్ర ఐటి, మానవవనరుల అభివృద్ధి, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ శాఖామంత్రి నారా లోకేష్ ను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కలిసారు. కొత్తపేట నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు అందించాలని కోరారు. నారా లోకేష్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

# అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్

## ఎక్కడా ఇబ్బందులు తలెత్తకూడదని అధికారులకు ఆదేశం

## అఖండ గోదావరి ప్రాజెక్ట్ శంకుస్థాపన అనంతరం దివాన్ చెరువులో అటవీ అకాడమీ ప్రారంభోత్సవం కూడా ఉంటుందని తెలిపిన మంత్రి దుర్గేష్





**రాజమహేంద్రవరం జూన్ 24 మనం ప్రతినిధి :** జూన్ 26వ తేదీన రాజమహేంద్రవరంలో అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన జరగనుందని అనంతరం దివాన్ చెరువులో అటవీ అకాడమీ ప్రారంభోత్సవం ఉంటుందని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.. మంగళవారం రాజమహేంద్రవరంలో స్థానిక మీడియాతో మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపనకు ముఖ్య అతిథులుగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాజమహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి లు వస్తున్న నేపథ్యంలో సంబంధిత ఏర్పాట్లను స్థానిక ఎస్పీ, టౌన్ అధ్యక్షులు శ్రీనివాస్ తో కలిసి స్వయంగా పరిశీలించడం జరిగిందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాదరణ ఉన్న నేత కావడంతో కార్యక్రమానికి ప్రజలు భారీగా వచ్చే అవకాశం ఉందన్నారు.. ఈ నేపథ్యంలో ఎటువంటి ఘటనలకు తావు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్షించామన్నారు. పుష్కర్ ఘాట్ లో శంకుస్థాపన శిలాఫలకం ఎక్కడ ఏర్పాటు చేయాలి, సభా వేదికను ఎక్కడ నిర్ణయించాలనే అంశాలపై అధికారులతో చర్చించామన్నారు. ఇప్పటికే అందుకు సంబంధించిన ఏర్పాటు చక చకా జరుగుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ వివరించారు.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యక్రమానికి వచ్చిన సమయం మొదలుకొని సురక్షితంగా తిరిగి వెళ్లే వరకు అన్ని ఏర్పాట్లు సక్రమంగా చేస్తున్నామని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ సందర్భంగా అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. అంతకుముందు హెవలాక్ వంతెన, పుష్కర ఘాట్ ప్రాంతాల్లో మంత్రి పర్యటించారు..

# క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చేదిద్దాలి

## - ఈపీఐపీ స్పోర్ట్స్, హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో పుట్ బాల్ టోర్నమెంట్







**రాజమహేంద్రవరం, జూన్ 24, మనం న్యూస్ :** చదువుతోపాటు క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతాను దాస్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఓఎన్జీసీ క్రీడా మైదానంలో ఈపీఐపీ స్పోర్ట్స్ ,

ఈస్ట్ గోదావరి ఫుట్బాల్ అసోసియేషన్ ఛాంపియన్షిప్ - 2025 ఆధ్వర్యంలో జూనియర్ , సబ్ జూనియర్ విభాగాల్లో జరిగిన పుట్ బాల్ టోర్నమెంట్ కు ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ ఆధ్వర్యంలో ఇటువంటి క్రీడలను ప్రోత్సహించడం సంతోషకరమైన విషయమన్నారు. దేశంలో క్రికెట్ ప్రథమ స్థానంలో ఉందని అదే స్థాయిలో ఫుట్బాల్ క్రీడ ఉండాలన్నారు. ఓఎన్జిసి, హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ రీజనల్ కలెక్షన్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, ఈపీఐపీ స్పోర్ట్స్ డైరెక్టర్ ప్రభు మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాల నుండి ఆరు పుట్ బాల్ టీమ్లు పాల్గొన్నాయని జూనియర్ విభాగంలో కాకినాడకు చెందిన టీం విజయం సాధించగా, సబ్ జూనియర్ విభాగంలో రాజమహేంద్రవరం టీం విజయం సాధించాయన్నారు. నేటి యువత చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో విజయాపాయజయాలు సర్వసాధారణమన్నారు. ఈ సందర్భంగా విన్నర్స్ కు మెమెంటోలు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ రీజనల్ సేల్స్ మేనేజర్ మధుబాబు, హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సతీష్, శ్రీకాంత్, హెచ్ ఆర్ మేనేజర్ సుధా, హిందుస్థాన్ మైక్రో ఫైనాన్స్ బిజినెస్ హెడ్ రామ్మోహన్, కోకోకోల ట్రైనింగ్ మేనేజర్ రాజ్ కుమార్, క్రెడాయ్ రాజమహేంద్రవరం ప్రెసిడెంట్ సంతోష్ ఫణి కుమార్, తీగల రాజా తదితరులు

## టాటా ఏఐఏ సంపద మరియు పదవీ విరమణ ప్రణాళికను

# అందించడానికి రెండు కొత్త బీమాలను ప్రారంభించింది

**విజయవాడ, జూన్ 24 ( మనం న్యూస్ ) :** భారతదేశం ప్రపంచంలో 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్నందున, భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా కంపెనీలలో ఒకటైన టాటా %ూ×ూ% లైఫ్ ఇన్సూరెన్స్ జీవిత బీమా-సంబంధిత పెట్టుబడి ఉత్పత్తుల ద్వారా మీ సంపదను పెంచుకోవడానికి మరియు మీ భవిష్యత్తును భద్రపరచుకోవడానికి మీకు శక్తివంతమైన అవకాశాన్ని అందిస్తుంది. భారతదేశం యొక్క బలమైన ఆర్థిక వృద్ధి అవకాశాల సంపదను అందిస్తుంది మరియు భారతదేశం యొక్క వృద్ధి కథను పూర్తిగా ఉపయోగించుకోవడానికి రూపొందించబడిన రెండు కొత్త నిధులతో ఈ సామర్థ్యాన్ని ఉపయోగించుకోవడంలో మీకు సహాయం చేయడానికి మేము ఇక్కడ ఉన్నాము.

భారతదేశ ఆర్థిక పురోగతిని సద్వినియోగం చేసుకోవడానికి మీకు సహాయపడటానికి రూపొందించబడిన రెండు కొత్త నిధులను పరిచయం చేస్తున్నాము:

1. తమ కుటుంబ ఆర్థిక భవిష్యత్తును భద్రపరుచుకుంటూ తమ సంపదను పెంచుకోవాలనుకునే వారి కోసం - టాటా %ూ×ూ% టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ ఫండ్

2. ఈక్విటీ ఆధారిత వృద్ధితో బలమైన పదవీ విరమణ కార్పస్‌ను నిర్మించడంపై దృష్టి సారించిన వారి కోసం - టాటా ఏఐఏ టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ పెన్షన్ ఫండ్

ఈ నిధులు జూన్ 23, 2025న పెట్టుబడి కోసం తెరవబడతాయి మరియు జూన్ 30, 2025తో ముగిసే కొత్త ఫండ్ ఆఫర్ ( ఎన్ ఎఫ్ ఓ ) కాలంలో యూనిట్‌కు కేవలం రు.10 వద్ద అందుబాటులో ఉంటాయి. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ యొక్క యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్‌ల ద్వారా పెట్టుబడులు పెట్టబడతాయి, ఇది మీకు జీవిత బీమా కవరేజ్ మరియు సంభావ్య సంపద వృద్ధి యొక్క ద్వంద్వ ప్రయోజనాన్ని అందిస్తుంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి సిద్ధంగా ఉంది, యువ శ్రామిక శక్తి, వేగవంతమైన పట్టణీకరణ, బలమైన విధాన సంస్కరణలు మరియు 'మేక్ ఇన్ ఇండియా' పిఎల్ఈ పథకాల వంటి కీలక చొరవల మద్దతుతో. ఈ ఆశాజనక వృద్ధి నుండి ప్రయోజనం పొందడానికి ఈ నిధులు మీకు అవకాశం. ఈ నిధులు నిఫ్టీ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ ద్వారా శక్తిని పొందుతాయి, ఇది మార్కెట్ కంటే మెరుగైన రాబడిని (ఆల్ఫా) అందించే చరిత్ర కలిగిన 30 అత్యుత్తమ పనితీరు కనబరిచే స్టాక్‌లను ఎంచుకుంటుంది. అంటే తెలివైన స్టాక్ ఎంపిక మరియు అధిక వృద్ధికి అవకాశం. మీరు మీ కుటుంబానికి బలమైన ఆర్థిక పునాదిని నిర్మించాలనుకున్నా లేదా పదవీ విరమణ నిధిని సృష్టించాలనుకున్నా, ఈ నిధులు కాలక్రమేణా మీ డబ్బును పెంచుకోవడానికి మీకు సహాయపడటానికి రూపొందించబడ్డాయి - వాటి దృష్టి కేంద్రీకరించిన, అధిక-వృద్ధి ఈక్విటీ ఎక్స్‌పోజర్‌కు ధన్యవాదాలు. సంపద సృష్టికి మించి, వినియోగదారులు జీవిత కవరేజ్‌తో వారి కుటుంబాల ఆర్థిక భవిష్యత్తును భద్రపరచవచ్చు.

టాటా ఏఐఏ టాప్ 200 ఆల్ఫా 30 ఇండెక్స్ ఫండ్ మరియు టాటా ఏఐఏ టాప్ 200 ఆల్ఫా 30 పెన్షన్ ఫండ్ ఈ ధోరణులను ఉపయోగించుకోవడానికి, భారతదేశ వృద్ధి కథ నుండి ప్రయోజనం పొందేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి వ్యూహాత్మకంగా రూపొందించబడ్డాయి. మీరు మీ సంపదను పెంచుకోవడంపై దృష్టి సారించినా లేదా బలమైన పదవీ విరమణ నిధిని నిర్మించడంపై దృష్టి సారించినా, ఈ నిధులు పనితీరు, రక్షణ మరియు వృద్ధి యొక్క ఆదర్శ కలయికను అందిస్తాయి. టాటా ఏఐఏ ఆల్టర్నేట్ అండ్ ఎమర్జింగ్ ఛానల్స్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ జీలానీ బాషా వివరిస్తూ, "భారతదేశం అనేక దశాబ్దాల పాటు కొనసాగే పరివర్తనాత్మక ఆర్థిక వృద్ధికి సిద్ధంగా ఉంది. మా కొత్తగా ప్రారంభించబడిన నిధులు ఈ ఉత్తేజకరమైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి రూపొందించబడ్డాయి, బలమైన రిస్క్-సర్దుబాటు చేసిన రాబడిని అందించడానికి లోతైన డేటా విశ్లేషణను ఉపయోగించుకుంటాయి. ఈ నిధులు సానుకూల వృద్ధి ధోరణిని ఉపయోగించడం, పెట్టుబడిదారులకు గణనీయమైన దీర్ఘకాలిక విలువను అందించడం మరియు వారి ఆర్థిక భద్రతను నిరంతరం మెరుగుపరచడంపై దృష్టి సారించాయి.

# గొల్లప్రోలు నగర పంచాయతీలో కదులుతున్న అవినీతితేనె తుట్టె?

### ప్రభుత్వ నిధులు సద్వినియోగం ఎంత....

### దుర్వినియోగం.ఎంత....

### ఆరాతీ స్తున్న జిల్లా కలెక్టర్ షాన్ మోహన్




**గొల్లప్రోలు జూన్ 24, మనం న్యూస్:** గొల్లప్రోలునగర పంచాయతీఅభివృ ద్ధికిగత. ప్రభుత్వం.కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను గొల్లప్రోలు నగర పంచాయతీ పాలకవర్గం చేపట్టిన అభివృద్ధి పనులు అధికారుల అవినీతి చిట్టానిగ్గు.తెలిసేందుకు రాష్ట్రఉప ముఖ్యమంత్రి పిఠాపురం శాసనసభ్యుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గొల్లప్రోలునగరపంచాయతీపాలకవర్గ0. లెక్కలుతేల్చేందుకు రంగం సిద్ధం చేసినట్లుగా ప్రాథమిక సమాచారం రాష్ట్ర ప్రభుత్వం గొల్లప్రోలు నగర పంచాయతీ అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులను వెచ్చిస్తే సిసి రోడ్ల నిర్మాణాలకు ఎంత. నగర పంచాయతీ త్రాగునీటి వ్యవస్థ మెరుగుదలకు ప్రభుత్వం మంజూరుచేసిన సి పి ఎస్ ఆర్. సుమారు 72 లక్షల ప్రభుత్వ నిధులు వినియోగంపై కాకినాడ జిల్లా కలెక్టర్ నివేదిక పంపాలని ఆదేశించినట్లుగా సమాచారం గొల్లప్రోలు నగర పంచాయతీ అధికారులు కాంట్రాక్టర్లు చిత్తశుది ్ధపై. కలెక్టర్ ఆరా ఇంజనీరింగ్ అధికారులకు మింగుడుపడటం లేదని తెలుస్తుంది.గొల్లప్రోలు నగర్ పంచా యతీపరిధిలో ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా జరుగుతున్న వైనం పై "మనం" తెలుగు జాతీయదినపత్రిక కథనంతో గొల్లప్రోలు నగర పంచాయితీ అవినీతి తేనె తుట్ట ను కూటమి ప్రభుత్వం కదిలిస్తూ పాలకులు అధికారుల పనితీరుపై ప్రభుత్వం పటిష్టమైన నివేదికను అందివ్వలంటూ సంబంధిత అధికారులను ఆదేశించినట్లుగా తెలుస్తుంది.

## మార్పును వేడుక చేసుకునే, మీరేంటో చాటుకునే

# సాహసోపేత కొత్త గుర్తింపును ఆవిష్కరించిన బటర్ ఫ్లై

**విజయవాడ జూన్ 23 ( మనం న్యూస్) :** భారతదేశ అత్యంత విశ్వసనీయమైన వంటగది ఉపకరణాల బ్రాండ్లలో ఒకటైన బటర్‌ఫ్లై ఒక కొత్త పేజీని తిరగేస్తోంది. రిఫ్రెష్ చేయబడిన బ్రాండ్ గుర్తింపు, పునరుద్ధరించబడిన ఉద్దేశ్యం, నేటి నిరంతరం మార్పు చెందుతున్న వినియోగదారుని గురించి మరింత స్పష్టమైన అవగాహనతో. ఈ రిఫ్రెష్ కు గుండెకాయలా ఒక చిహ్నం ఉంది, అది కాలానికి అతీతంగా పరివర్తన చెందేది %-% ఫింగర్ ప్రింట్. అది సీతాకోకచిలుక రెక్కలలో అందంగా విలీనం అవుతుంది. అభివృద్ధి చెందిన ఐకాన్ బ్రాండ్ ప్రధాన నమ్మకాన్ని ప్రతి బింబిస్తుంది: జీవితం మారుతున్నప్పటికీ, ఒకరి అసలైన రూపం అలాగే ఉంటుంది. ఈ వ్యక్తిగత ముద్ర - ఒకరి ఆలో చనా విధానం, వంట చేయడం, సృష్టించడం మరియు జీవించడం - దాన్నేఇప్పుడు బటర్‌ఫ్లై వేడుక చేసుకుంటోంది. బటర్‌ఫ్లై యొక్క ఈ కొత్త శకం జీవితం పట్ల 'జిల్లెనియల్' వైఖరి కలిగిన వినియోగదారులతో నేరుగా మాట్లాడుతుంది వాళ్లు- తాము ఎవరో అనే దానిలో పాతుకుపోయి పరివర్తనను స్వీకరించే స్వీయ-అవగాహన కలిగిన వ్యక్తులు. వారికి, మార్పు స్థిరంగా ఉంటుంది - కానీ ప్రామాణికత అనేది చర్చించలేనిదిగా ఉంటుంది. జనాభాను దాటి సైకో గ్రాఫిక్స్‌కు వెళ్లడం ద్వారా వయస్సుపై కాకుండా వైఖరిపై దృష్టి పెట్టడం ఈ బ్రాండ్ లక్ష్యం - ఎందుకంటే జిల్లెనియల్ మనస్తత్వం సంఖ్యలు, సరిహద్దులు లేదా లింగాల ద్వారా నిర్వచించబడదు, కానీ మార్పును ఎలా స్వీకరిస్తారనే దాని ద్వారా నిర్వచించ బడుతుంది. బటర్‌ఫ్లై యొక్క రిఫ్రెష్డ్ పొజిషనింగ్, 'సెలబ్రేటింగ్ చేంజ్' అనేది ఆధునిక భారతీయ గృహాల లోతైన అవగాహనను ప్రతిబింబిస్తుంది. ఇక్కడ మారుతున్న పాత్రలు, హైబ్రిడ్ జీవనశైలి, టెక్-ఇంటిగ్రేటెడ్ లివింగ్ ప్రమాణం అనేవి సాధారణ మైపోతాయి. గృహోపకరణాల్లో భారతదేశ ప్రముఖ సంస్థల్లో ఒకటైన క్రాంప్టన్ అనుబంధ సంస్థగా, బటర్‌ఫ్లై ఇప్పుడు వంటగదిలో మరియు అంతకు మించి రోజువారీ అనుభవాలను మార్చే సహజమైన, ఉద్దేశపూర్వక ఆవిష్కరణలను తీసుకురావడానికి సన్నద్ధమైంది. "40 సంవత్సరాలకు పైగా, బటర్‌ఫ్లై భారతదేశం అంతటా లక్షలాది వంటశాలలలో భాగంగా ఉంది. నేడు, ఇళ్లు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గుర్తింపులు మరింత స్వీయ-నిర్వచితాలవుతున్నాయి. ఈ నేపథ్యంలో మా కొత్త గుర్తింపు మనం ఎవరో మాత్రమే కాకుండా - మనం ఎవరి కోసం ఇక్కడ ఉన్నామో కూడా ప్రతిబింబిస్తుంది" అని బటర్‌ఫ్లై చీఫ్ బిజినెస్ ఆఫీసర్ శ్వేతా సాగర్ అన్నారు. కొత్త బటర్‌ఫ్లై లోగో కేవలం ఒక చిహ్నం కంటే ఎక్కువ - ఇది మిలియన్ల మంది వినియోగదారులు, రిటైలర్లు, డీలర్లు, ఉద్యోగులు మరియు బటర్‌ఫ్లై ఉత్పత్తులను తయారు చేస్తున్న డిజైనర్ల గుర్తు. ఫింగర్ ప్రింట్ విభిన్న రేఖాపురేఖల నుండి రూపొందించబడిన సీతాకోకచిలుక రెక్కలు ఇప్పుడు అది తాకిన ప్రతి వ్యక్తి కథను కలిగి ఉంటాయి. జీవితం ఎంత మారిపోయినా, ఒకరి గుర్తింపు అనేది వంటగది మరియు రోజువారీ లయపై ఒక ముద్ర వేస్తుందనే ఆలోచనకు ఇది ప్రతిరూపం.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### ఏఐటియుసి






**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 24 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జంగారెడ్డిగూడెం మునిసిపల్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ కు తమ సమస్యల వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ మండల కార్యదర్శి కుంచె వసంతరావు ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు కూనపాముల విఘ్నేష్ లు మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం మునిసిపల్ కార్మికులకు ప్రతి నెలా జీతాలు ఆలస్యం అవుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రస్తుతం రెండు నెలలు గడుస్తున్నా ఇంకా జీతాలు చెల్లించకపోవడం వలన తమతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులు గురవుతున్నారన్నారు చిన్న స్థాయి అవుట్ సోర్సింగ్ కార్మికులకు సమయానికి జీతాలు పడకపోతే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు స్థానిక కమీషనర్ జీతాల బిల్లు సమయానికి పెట్టినప్పటికి ఆడిటర్ వద్ద సి ఎం ఎఫ్ ఎస్ చివరకు సర్వర్ పనిచేయకపోవడంలేదనే కారణాలు చూపుతూ తరచూ జీతాలు ఆలస్యం చేస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు పాఠశాలలు ప్రారంభించి పది రోజులు అయిందని పిల్లలు స్కూల్ కాలేజీ లలో చేర్పించేందుకు చేతిలో పైసలు లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తల్లికి వందనం డబ్బులు పడకపోవడం ద్వాక్రా కిరాణా ఇంటి అద్దెలుబ్యాంకు రుణాలు మొదలైన బకాయిలు చెల్లించే పరిస్థితి లేక ఎక్కడా అప్పులు దొరకక కార్మికులు నానా తంటాలు పడుతున్నారు ఒక పక్క ప్రభుత్వంసంక్షేమ పథకాలు కేవలం పారిశుధ్య కార్మికులు లకు మాత్రమే వర్తిచ్చేటట్లు జిఓ ఇవ్వడం వలన మిగిలిన ఇంజనీరింగ్ కార్మికులకు సంక్షేమపథకాలు వర్తించవని ప్రకటించిన ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికులకు తక్కువ జీతాలు ఇవ్వడం చాలా దారుణం అని అన్నారు ప్రస్తుతం కరోనా కేసులు వస్తున్న సమయంలో మునిసిపల్ కార్మికులకు మౌలికసదుపాయలు పారిశుధ్య ఇంజనీరింగ్ కార్మికులకు టూల్ కిట్స్ టార్చ్ లైట్స్ గ్లౌజులు మాస్కులు సబ్బులు చెప్పులు రైన్ కోట్స్ మొదలగు సదుపాయలు పనిముట్లు కల్పించకపోవడం చాలా బాధాకరమని కనీసం చీపుర్లు, డస్ట్ బిన్స్ వాహనాలు రిక్షాలు, పుష్ గార్ట్స్ రిపేర్ చేయించకపోవడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా కమీషనర్ వెంటనే స్పందించి స్థానికంగా ఉన్న కార్మికుల సమస్యలు పై దృష్టి పెట్టి పరిష్కరించాలని కోరారు ఈ కార్యక్రమం లో జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు కంతేటి వెంకటరావు ఇంజనీరింగ్ విభాగం కార్యదర్శి నిమ్మల సుబ్బారావు అయినాల ముత్యాలరావు దోసూరి నాగరాజు పారిశుధ్య విభాగం కార్యదర్శి బొక్కా శ్రీనివాస్ కొత్తూరి నాగేశ్వరావు పితాని సురేష్ కొత్తూరి శ్రీను ఇంగుర్తి నాగరాజు కొత్తూరి ఏమిలేశ్వరావు కొత్తూరి నాగదుర్గారావు ముప్పిడి సురేష్ యడ్లపల్లి ప్రసాద్, చాపల రమేష్ జాల వెంకటేశ్వరావు దుద్దె సూర్యచంద్రరావు పారిశుధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటి ఎంపికైన ఆత్రేయపురం మండల విద్యార్థినులు

### ర్యాలి గ్రామం నుండి ముగ్గురు విద్యార్థినులు.



**ఆత్రేయపురం జూన్ 24 మనం న్యూస్ :** ఇటీవల జరిగిన ట్రిపుల్ ఐటీ సెలక్షన్లో ఆత్రేయపురం మండల విద్యార్థునులు ఏడుగురు విద్యార్థినులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖాధికారి పి. వరప్రసాద్ తెలియజేసారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ర్యాలీ నుండి రావి మౌనిక (నూజివీడు). పెండెం లలిత నాగేశ్వరీ (ఒంగోలు), కొప్పెల్ల భారతి (శ్రీకాకుళం) అనే ముగ్గురు విద్యార్థినుల ఎంపిక కాగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంకంపాలెం నుండి ఇద్దరు విద్యార్థినులైన గుబ్బల కావ్య సాయి జానకి (శ్రీకాకుళం), సింగడాల రామ సంజన (శ్రీకాకుళం) ఎంపికయ్యారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వాడపల్లి కి చెందిన సోమి జ్ఞాన సత్యశ్రీ (ఇడుపులపాయ), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెలిచేరునకు చెందిన అన్నందేవర హర్షిత చంద్ర విద్య (ఒంగోలు)కు ఎంపికయ్యారు. మన మండలం నుండి ట్రిపుల్ ఐటి కు ఎంపిక కాబడిన విద్యార్థులు అందరూ విద్యార్థినులే కావడం విశేషమని మండల విద్యాశాఖాధికారి పి.వి ప్రసాదరావు అన్నారు. ట్రిపుల్ ఐటి కు ఎంపిక కాబడిన విద్యార్థులను మండల పరిషత్ అధ్యక్షులు కుండా అన్నపూర్ణ, జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు బోనం సాయిబాబా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.కె.ఎస్.ఎస్.వి. రామన్, తదితరులు ప్రశంసించారు.

# కొత్తపేట సబ్ జైలును సందర్శించిన జిల్లా న్యాయమూర్తి

### ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఎన్ లక్ష్మి.





**కొత్తపేట జూన్ 24 మనం న్యూస్.** సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజ మహేంద్రవరం ఎన్.లక్ష్మి మంగళవారం కొత్తపేట సబ్ జైల్ ను విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జైలులో ఆహార వసతులు, పరిశుభ్రత, ఖైదీలకు లీగలైడ్ ద్వారా ఖైదీలకు న్యాయవాదుల నియామకం గురించి చర్చించారు. వంటశాల ,బాత్రూమ్స్ పరిశుభ్రతను పరిశీలించి, జైలు సూపరిండెంట్ వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ టి.ఎస్.ఎస్ మోహన్ (పిఎల్వి) రేలంగి ఆంజనేయులు పాల్గొన్నారు.

# వన్ ఇయర్ ఫర్ వసంత

### లంక లితీష్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్.

### ఎమ్మెల్యే వసంత ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమంతో పరుగులు పెడుతున్న నియోజకవర్గం.






**మైలవరం జూన్ 24 మనం న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైన సందర్భంగా స్థానిక నియోజకవర్గం నుండి కూటమి ప్రభుత్వం బలపరిచిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా వసంత కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ఎన్టీఆర్ సర్కిల్ వద్ద లంక లితీష్ ఆధ్వర్యంలో వన్ ఇయర్ ఫర్ వసంత అంటూ భారీ కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, నియోజవర్గంలో గత సంవత్సర కాలముగా ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నారని, రాబోవు నాలుగు సంవత్సరాల కాలంలో పట్టణంలో మరెన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో, పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఎమ్మెల్యేగా ముందుకు సాగాలని నియోజకవర్గం ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఎమ్మెల్యేగా సంవత్సరం ముగిసిన సందర్భంగా భారీ కేక్ కటింగ్ చేయించి, మిఠాయిలు పంచి, సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, తెలుగు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ నిరసన



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 24 (మనం న్యూస్)** జూన్ 22న రేపల్లె మండలం పెనుమూడి గ్రామంలో సీనియర్ న్యాయవాది కొండపల్లి శ్రీనివాస్ దారుణ హత్యకు గురికావడం తీవ్ర దిగ్భ్రాంతి ని కలుగ చేసిందని జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి ఎస్ ఆర్ మూర్తి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది శ్రీనివాస్ హత్యకు నిరసనగా మంగళవారం, బుధవారం రెండు రోజులు జంగారెడ్డిగూడెం బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులను బహిష్కరించి నిరసన తెలియజేశారు ఉపాధ్యక్షులు మూడేపల్లి నాగులు మాట్లాడుతూ న్యాయవాదుల ప్రాణానికి విలువ లేకుండా పోయిందని ఈ సంఘటనను తీవ్రంగా ఖండించారు. సీనియర్ న్యాయం అది నిమ్మగడ్డ రాంబాబు మరియు పాశం సాయి ప్రతాప్ మాట్లాడుతూ న్యాయవాదులకు రక్షణ చట్టం ప్రభుత్వం తక్షణమే తీసుకురావాలని న్యాయవాదులపై జరుగుతున్న దౌర్జన్యాలను అరికట్టాలని డీజీపీ దీనిపై తక్షణమే దృష్టి పెట్టి న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నివారించాలని డిమాండ్ చేశారు. స్పోర్ట్స్ సెక్రటరీ కుమారి సొబ్బన ఆనంద్ సీనియర్ న్యాయవాదులు మాడ రామ్మోహన్ రావు డివిఆర్ కృష్ణ రాయి వసంతరావు వింజమూరి కిరణ్ కిషోర్ కురిమెళ్ళ హరి తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఏఐ, రోబోటిక్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌లో భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దడమే లక్ష్యం

### - న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు

**విజయవాడ జూన్ 24 ( మనం న్యూస్ ):** విద్యార్థుల అసాధారణ విజయాలతో స్ఫూర్తి పొంది, న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరులో అధునాతన సాంకేతిక విద్యాబోధన కోసం తమ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించింది. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో రెండో సంవత్సరం అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులలో అసాధారణ స్థాయిలో 93% మంది అగ్రశ్రేణి టెక్ సంస్థలు, ప్రతిష్టాత్మక పరిశోధనా సంస్థలలో ఇంటర్న్‌షిప్‌లు పొందారు. రేజర్‌పే, సర్వం ఏఐ, జూమ్‌కార్ వంటి ప్రముఖ కంపెనీలతో పాటు, డీఆర్‌డీఓ లాంటి గౌరవనీయ పరిశోధనా సంస్థల్లో వీరు ఇంటర్న్‌షిప్‌లు సాధించారు. భారతదేశ ప్రముఖ టెక్, స్టార్టప్ కేంద్రమైన ఎలక్ట్రానిక్ సిటీలో న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ సరికొత్త క్యాంపస్‌ను నిర్మించింది. ఉద్యోగాలకు సిద్ధం చేసే ఆచరణాత్మక టెక్ విద్యకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం ఈ క్యాంపస్ ప్రధాన లక్ష్యం. ఈ కొత్త క్యాంపస్‌లో 2,500 మంది విద్యార్థులు చదువుకునే వీలు కల్పించారు. అలాగే, 1,000 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలు కూడా ఉంటాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, టెక్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి ప్రత్యేక కోర్సులతో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యా విధానాన్ని రూపొందించారు. తరగతి గదిలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవిత పరిశ్రమ అనుభవంతో జోడించి, విద్యార్థులు ప్రాక్టికల్ నైపుణ్యాలతో, బలమైన ప్రొఫైల్‌తో, ఉద్యోగానికి సిద్ధంగా ఉండేలా తీర్చిదిద్దుతారు. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులకు అత్యాధునిక అభ్యాస వాతావరణం కల్పిస్తోంది. ఇక్కడ విద్యార్థులకు రోబోటిక్స్ కోసం ప్రత్యేకంగా ఆన్-క్యాంపస్ మేకర్స్ ల్యాబ్ అందుబాటులో ఉంది. అలాగే, అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ పరిశోధనా సౌకర్యాలు లభిస్తాయి. ఐసీపీసీ వరల్డ్ ఫైనలిస్ట్, క్రెడ్, మాజీ టెక్ లీడ్ అయిన అశ్విన్ కె, మేక్‌మైట్రిప్, మాజీ ప్రిన్సిపల్ ఇంజినీర్ సౌమిత్ర మిశా, ఇస్రో, మాజీ ఉద్యోగి సిద్ధార్థ్ మాలిక్ లాంటి పరిశ్రమ నిపుణులు రూపొందించిన పాఠ్య పుస్తకాలతో విద్యార్థులు శిక్షణ పొందుతారు. ఈ వాతావరణం విద్యార్థులలో సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను, ప్రయోగాలు చేసే తత్వాన్ని పెంపొందిస్తుంది. తొలి రోజు నుంచే నిజ ప్రపంచ ఉత్పత్తులను తయారు చేసే దిశగా వారిని ప్రోత్సహిస్తుంది. దీనివల్ల విద్యార్థులు కేవలం సైద్ధాంతిక జ్ఞానాన్ని పొందడమే కాకుండా, ఆచరణాత్మక నైపుణ్యాలను కూడా నేర్చుకుంటారు. "న్యూటన్ స్కూల్‌లో, మేము టెక్ పరిశ్రమను నేరుగా తరగతి గదిలోకి తీసుకువస్తున్నాం. దీంతో విద్యార్థుల అభ్యాసం మరింత ఆచరణాత్మకంగా, ప్రస్తుత టెక్నాలజీకి అనుగుణంగా, ఇంకా ప్రభావవంతంగా మారుతుంది" అని న్యూటన్ స్కూల్ సహ-వ్యవస్థాపకుడు సిద్ధార్థ్ మహేశ్వరి తెలిపారు. "ఈ కొత్త క్యాంపస్‌ను విద్యార్థులందరూ కలిసి పనిచేసే వాతావరణంగా రూపొందించాం. ఇక్కడ విద్యార్థులు కేవలం సిద్ధాంతాలు నేర్చుకోవడమే కాదు, నిజమైన సమస్యలను పరిష్కరించే ఉత్పత్తులను తయారు చేస్తారు. కొత్త ఆలోచనలు, ఆవిష్కరణలు చేపడతారు. ఉద్యోగాలకు సిద్ధంగా ఉండే గ్రాడ్యుయేట్లను తయారు చేయడమే కాకుండా, భవిష్యత్ టెక్ నాయకులను, పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దడమే మా లక్ష్యం. వీరు రేపటి డిజిటల్ ప్రపంచానికి దిశానిర్దేశం చేస్తారు" అని సిద్ధార్థ్ వివరించారు. న్యూటన్ స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కొత్త క్యాంపస్ కేవలం ఒక విద్యాసంస్థ మాత్రమే కాదు. అది భవిష్యత్ నిర్మాణకర్తలు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఒక సమాజం. ఇక్కడ విద్యార్థులకు చైనా, సింగపూర్, సిలికాన్ వ్యాలీ వంటి ప్రపంచ ఆవిష్కరణ కేంద్రాలలో నేరుగా పాల్గొనే అవకాశాలు లభిస్తాయి. ప్రాజెక్టులు, హ్యాకథాన్‌లు, పరిశ్రమ సవాళ్ల ద్వారా ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారు. అంతేకాకుండా, అంకితమైన స్టార్టప్ ఇంక్యుబేషన్ సౌకర్యం ఉంటుంది. ఈ క్యాంపస్ సాధారణ కళాశాల కంటే ఎంతో ఉన్నతమైనది. ఇది రేపటి డిజిటల్ ప్రపంచాన్ని తీర్చిదిద్దే యువతను ప్రోత్సహించే ఒక ప్రదేశం.

# ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన పథకం పేదలకు గొప్ప వరం

**పోడూరు శాఖ ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు.**

**అటెండర్ మీసాల పుల్లారావుని అభినందించిన రుద్రరాజు వరహాల రాజు.**



**పోడూరు జూన్ 24 మనం న్యూస్ :** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం పేదలకు గొప్ప వరమని పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు.పోడూరు మండలకేంద్రం పోడూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య సమస్యతో పరమపదించిన గుడాల రాజేష్ బాబు కుటుంబానికి ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన ద్వారా అందిన రెండు లక్షల రూపాయలు చెక్కును గ్రామ ప్రముఖులు,మాజీ సర్పంచ్ రుద్రరాజు వరహాల రాజు చేతుల మీదుగా లబ్ధిదారు తండ్రి ( నామిని) గుడాల వెంకటేశ్వరరావు కి మంగళవారం అందజేశారు.అలాగే కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇండియన్ బ్యాంక్ జోనల్ కార్యాలయం రాజమండ్రి నుంచి వచ్చిన ఫైనాన్షియల్ ఇంక్లూషన్ సీనియర్ మేనేజర్ అజ్జల నరేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలందరూ భీమా కలిగి ఉండాలన్న ఉద్దేశంతో ప్రారంభించిన గొప్ప భీమా పథకం అని కొనియాడారు.ఈ పథకం లో చేరి ఏడాదికి కేవలం 436 రూపాయలు ప్రీమియంతో రెండు లక్షలు ఇన్సూరెన్స్ పొందవచ్చునని అన్నారు.పాలసీదారుడు ఏ కారణం చేతనైన మరణిస్తే 2 లక్షల రూపాయలు ఇంటికి చేరేటట్లు ఈ పథకాన్ని రూపొందించారని.దీంతో ఆర్థిక ఇబ్బందులు నుంచి కొంతవరకు లబ్ధిదారుని కుటుంబం బయటపడవచ్చు అని అన్నారు. ఈ పథకానికి 18 నుంచి 50 సంవత్సరాలు లోపు వయసు ఉన్న బ్యాంక్ ఖాతాదారులు ఈ ప్రభుత్వ బీమా పథకంలో చేరి లబ్ది పొందవచ్చు అన్నారు.బ్యాంక్ అకౌంట్లో 436 రూపాయలు ఉంటే ఆటో డెబిట్ ప్రాసెస్ లో సంవత్సరానికి ఒకసారి అకౌంట్ భీమా రుసుము ( ప్రీమియం) చెల్లించబడుతుందని రోజుకి సుమారుగా ఒక రూపాయి మాత్రమే పడిందని ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని అన్నారు.తదనంతరం వరహాల రాజు మాట్లాడుతూ గుడాల రాజేష్ బాబు ని ఈ ప్రభుత్వ భీమా పథకంలో చేరేటట్లు ప్రోత్సహించి ఆ కుటుంబానికి ఎంతో మేలు చేసినందుకు బ్యాంక్ అటెండర్ మీసాల పుల్లారావు ను అభినందిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ ఏబీఎమ్ ముని చరణ్ తో పాటు బ్యాంక్ సిబ్బంది మరియు ఖాతాదారులు పాల్గొన్నారు.

# తువ్వ కాలువ గండ్లను పరిశీలించిన వైయస్సార్ కాంగ్రెస్ నేతలు

**జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ తో కలిసి నందిగామ జగ్గయ్యపేట ఇన్చార్జిలు పరిశీలన**



**జగ్గయ్యపేట జూన్ 24 మనం న్యూస్ :** పెనుగంచిప్రోలు అనిగండ్లపాడు గ్రామాల పరిధిలో ఉన్న తువ్వ కాలువ గండ్లును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీజిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మొండితోక జగన్మోహన్ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు లు పరిశీలించారు. మంగళవారం నేతలు కార్యకర్తలతో కలసిరైతు రథం (ట్రాక్టర్) పై స్వయంగా వెళ్లి తవ్వకాలవ గండ్లను వైసీపీ నాయకు లు పరిశీలించారు. పెనుగంచిప్రోలు మండలం పరిధిలో ఉన్న ముచ్చింతాల, అనిగండ్లపాడు, గుమ్మడిదూరు, వెల్లర్తిపాడు గ్రామాల పరిధిలో ఉన్న తువ్వ కాలవ అక్టోబర్ నెలలో వచ్చిన వరదలకు కోతకు గురై 45 చోట్ల గండి పడి పొలాలపై ఇసుక మేట వేసిన సంగతి తెలిసినదే, ఈ గండ్లు అన్ని పూర్తి చేయాలి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ మంగళవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి తువ్వకాలువ ను జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్, నందిగామ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ మొండితోక జగన్మోహన్ రావు, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు లు పరిశీలించారు. వారితో పాటు రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు. లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నెలలు గడుస్తున్నా కానీ ఇప్పటివరకు ఒక్క గండి కూడా పూడ్చలేదనీ రైతులు పైన చిత్తశుద్ధి లేని ప్రభుత్వం అని, ఇసుక మట్టి రవాణా పై ఉన్న దృష్టి రైతులకు పొలాల్లో ఇసుక మేటలు తొలగించే దానిపై లేదు అన్నారు. ఒకపక్క రైతులకి ధాన్యానికి సరైన గిట్టుబాటు ధరలు లేక నానా అవస్థలు పడుతుంటే మరో పక్కన ఈ గండ్లు పూడ్చకూడ నీరు అందించకపోవడం తీవ్ర మనోభావానికి గురవుతున్నారు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున గతంలో కలెక్టర్ కి రైతులు తమ పొలాలలో ఉన్న ఇసుక మేటలు తొలగించకకు అవకాశం కల్పించండి అని చెప్పిన ఇంతవరకు ఎక్కడ కూడా ఆ ఉసే కనిపించలేదనీ ఈ గండ్లు పూడ్చకపోతే పొలాలకు నీరు అందదు నీరు వృధాగా పోతుంది అన్నారు. తువ్వకాలవ గండ్ల విషయం లో ఈ ప్రభుత్వం 1 కోటి 60 లక్షలు ఎస్టిమేషన్ వేసిన కూడ ఇంతవరకు పనులు ఎందుకుమొదలుపెట్టలేదు అని ప్రశ్నించారు. అదేవిధంగా ఇసుక మేటలు వేసిన పొలాలకు ఎకరానికి 50,000 నష్టపరిహారం అందించాలి.ఇప్పుడు రబీకి నీళ్ల అందక పొలాలు ఇసుకమేటలతో నిండిపోవడం వల్ల రైతులు వ్యవసాయం చేసుకోవడానికి వీలు కుదరక ఆశలు వదులుకున్నారు. ఇప్పుడు ఖరీఫ్ కూడా ప్రారంభమైంది, తువ్వకాలువ గండ్ల పనులు మొదలుపెట్టి పూర్తిస్థాయిలో తక్షణమే పూర్తి చేసి రైతులకు నీరు అందే విధంగా చూడాలని కోరారు.

# డంపింగ్ యార్డు రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చుదిద్దుతాం

- పైలట్ ప్రాజెక్టుగా ఎన్టీఆర్ జిల్లా ఎంపిక
- క్లస్టర్ విధానం అమలుకు జిల్లాలో శ్రీకారం
- అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛతా దినోత్సవం రోజున ప్రారంభోత్సవం
- గౌరవ ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా వినూత్న విధానం
- రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్





**విజయవాడ జూన్ 24 మనం ప్రతినిధి :** రాష్ట్రాన్ని డంపింగ్ యార్డ్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో ప్రయోగాత్మకంగా రెండు క్లస్టర్లను ఏర్పాటు చేస్తున్నట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు. డంపింగ్ యార్డ్ రహిత జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంగా విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), కొలికపూడి శ్రీనివాసరావు, జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, కొండపల్లి మునిసిపల్ కమిషనర్లతో నగరంలోని కలెక్టరేట్‌లో మంగళవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియా ప్రతినిధులతో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ (వేస్ట్ మేనేజ్‌మెంట్)లో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా రాష్ట్రంలోనే తొలి జిల్లాగా ఎన్టీఆర్ జిల్లాను డంపింగ్ యార్డ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో క్లస్టర్ విధానం అమలుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. గౌరవ పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యుల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో రెండు క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నామన్నారు. విజయవాడ నగర పాలక సంస్థ మినహా జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, కొండపల్లి పట్టణ స్థానిక సంస్థలతో పాటు ఐదు వేలకు పైబడి ఉన్న దాదాపు 75 ప్రధాన గ్రామపంచాయతీలను గుర్తించి రెండు క్లస్టర్లుగా విభజించి ఏ రోజుకారోజుకే వ్యర్థాల ప్రాసెస్ అయ్యే విధంగా మోడల్ రూపొందించామన్నారు. జగ్గయ్యపేట, నందిగామ, కొండపల్లి నగర పంచాయితీలు వాటి పరిధిలోకి వచ్చే గ్రామాలు, తిరువూరు, మైలవరంతో పాటు పక్కనున్న నూజివీడుకూడా కవరయ్యేలా క్లస్టర్లను రూపొందించడం జరిగిందన్నారు. అక్టోబర్ 2వ తేదీ స్వచ్ఛతా దినోత్సవం రోజున తొలి క్లస్టర్‌ను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుగారి ఆదేశాల మేరకు రాష్ట్రాన్ని, అందులో భాగంగా జిల్లాను డంపింగ్‌యార్డ్ రహిత జిల్లాగా చేయాలనే గట్టి పట్టుదలతో ఉన్నామన్నారు. ఇందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ అన్ని విధాలుగా పూర్తి సహకారం అందిస్తున్నామని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కె.పట్టాభిరామ్ అన్నారు. సమావేశంలో జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కమిషనర్ డీటీవీ కృష్ణారావు, తిరువూరు ఛైర్‌పర్సన్ కె.నిర్మల, కమిషనర్ కె.మనోజ్, కొండపల్లి ఛైర్‌పర్సన్ సీహెచ్ చిట్టిబాబు, కమిషనర్ రమ్యకీర్తన, నందిగామ ఛైర్‌పర్సన్ మహాలక్ష్మి, కమిషనర్ నూకరాజు, డీపీవో పి.లావణ్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

# కె13ఎక్స్ 5జీని విడుదల చేసిన ఒప్పో




**గాంధీనగర్ జూన్ 24 మనం న్యూస్:** తన విభాగంలో అత్యంత కఠినమైన 5జీ స్మార్ట్‌ఫోన్ కె13ఎక్స్ 5జీని ఒప్పో ఇండియా విడుదల చేసింది. ముఖ్యంగా యువ విద్యార్థులు, వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నిపుణుల కోసం ప్రత్యేకంగా దీన్ని తయారు చేశారు. స్థితిస్థాపకత కోసం తయారు చేసిన కె13ఎక్స్ 5జీ, ఎస్జీఎస్ గోల్డ్ డ్రాప్ సర్టిఫికేషన్, మిలిటరీ-గ్రేడ్ ప్రమాణాలతో వస్తుంది. ఇది దాని శ్రేణిలో అత్యంత దృఢమైన పరికరంగా నిలిచింది. దీని 360 డిగ్రీల డ్యామేజ్-ప్రూఫ్ ఆర్మర్ బాడీ ఏరోస్పేస్-గ్రేడ్ ఏఎం04 అల్యూమినియం మిశ్రమాన్ని ఉపయోగించి తయారు చేశారు. క్రిస్టల్ షీల్డ్ గ్లాస్‌తో బలోపేతం చేసి, డీప్-సీ స్పాంజ్‌లచే ప్రేరణ పొందిన బయోమిమెటిక్ స్పాంజ్ షాక్ అబ్జార్ప్షన్ సిస్టమ్ ద్వారా మెరుగు పరచబడింది. దీనిలోని ఐపీ65 నీరు, ధూళి నిరోధకతతో, ఒప్పో కె13ఎక్స్ 5జీ మన్నికకు కొత్త బెంచ్‌మార్క్‌ను నిర్దేశిస్తుంది.

# కోల్గేట్ ఓరల్ హెల్త్ ఉద్యమంతో 4.5 మిలియన్ల దంత పరీక్షలు



**గాంధీనగర్ జూన్ 24 మనం న్యూస్:** ప్రస్తుత ప్రవర్తన, ఆదర్శం మధ్య ఉన్న అవగాహన అంతరాన్ని తగ్గించేందుకు కోల్గేట్ నవంబర్ 2024లో ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌ను ప్రారంభించింది. లక్షలాది మంది భారతీయులకు సాధికారత కల్పించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ చేసిన ఈ ప్రయత్నం, వారి మొబైల్ ఫోన్ల ద్వారా వారి నోటి ఆరోగ్యాన్ని పరీక్షించుకునేందుకు, ఇండియన్ డెంటల్ అసోసియేషన్ భాగస్వామ్యంతో 50 వేల మంది దంత వైద్యుల నెట్‌వర్క్ ద్వారా ఉచిత దంత పరీక్షలను చేయించుకునుందుకు వీలు కల్పించింది. కోల్గేట్ ఓరల్ హెల్త్ మూవ్‌మెంట్‌లో భాగంగా, 700 కన్నా ఎక్కువ జిల్లాలను కవర్ చేసే 18 వేలకు పైగా పిన్ కోడ్‌ల నుంచి దేశవ్యాప్తంగా 4.5 మిలియన్లకు పైగా భారతీయులు తమ నోటి ఆరోగ్యాన్ని పరీక్షించుకున్నారు. ఇంకా, వారిలో 1/6వ వంతు మంది దంత వైద్యులను స్క్రీనింగ్ తర్వాత సందర్శించారు. తద్వారా ఈ ఉద్యమం భారతీయులను తదుపరి చర్య వైపు ఎలా విజయవంతంగా నడిపించిందో ప్రతిబింబిస్తుంది.

# ప్రపంచ ఆరోగ్య సంస్థ హాని నిరోధక తగ్గింపు మార్పు

**భారతదేశాన్ని అసమానంగా దెబ్బతీస్తోంది**

CONSUMER CHOICE CENTER

**గాంధీనగర్ జూన్ 24 మనం న్యూస్:** పొగాకు హాని తగ్గింపుకు వ్యతిరేకంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల చేసిన విధాన మార్పు దశాబ్దాలుగా కొనసాగుతున్న విధానాలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా భారతదేశం వంటి దేశాలకు అసమానంగా హాని కలిగిస్తుందని సీఏపీహెచ్ఆర్ఏ హెచ్చరించింది. ఇది పొగాకు కన్నా ఎక్కువ.. ఇది సార్వభౌమాధికారం, సైన్స్, ప్రాణాలను కాపాడటం గురించి అని సీఏపీహెచ్ఆర్ఏ ఎగ్జిక్యూటివ్ కోఆర్డినేటర్ నాన్సీ లూకాస్ నొక్కిచెప్పారు. ‘భారతదేశం వెనక్కి తగ్గాలి. హాని తగ్గింపుపై ఆధారాలను విస్మరించే దాత ఆధారిత అజెండాలను తిరస్కరించాలని మేము భారత విధాన నిర్ణేతలను కోరుతున్నాము. బదులుగా, సురక్షితమైన నికోటిన్ ఉత్పత్తులను పొందేందుకు, ఆవిష్కరణలను కొనసాగించేందుకు, జీవనోపాధిని రాజీ పడకుండా ప్రజారోగ్యాన్ని రక్షించడానికి మద్దతు ఇచ్చే సైన్స్ ఆధారిత, వినియోగదారు కేంద్రీకృత విధానాలను భారతదేశం సమర్థించాలి’ అని సూచించారు.

# కాశీ అన్నపూర్ణ సేవాసమితి విద్యార్థులకు ఆధ్వర్యంలో సన్మానం

**10 వ తరగతిలో ఉత్తమ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు సన్మానం.**



**రావులపాలెం జూన్ 24 మనం న్యూస్.** రావులపాలెం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 2025 సంవత్సరం టెన్త్ పరీక్షా ఫలితాలలో రావులపాలెం మండల స్థాయిలో మొదటి, రెండవ, మూడవ ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను, వారి తల్లితండ్రులను సన్మానించి శ్రీ కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ ద్వారా నగదు, మెమెంటోలు అందజేశారు. మండల స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించిన వాసంశెట్టి టింపు సాయి ఇంద్రశ్రీ కి సంస్థ సభ్యుడు నందం రాజారమేష్ 10,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. రెండవ ర్యాంకు సాధించిన కోలపల్లి యశస్విని నాగశ్రీ కి సంస్థ సభ్యురాలు కొండల పార్వతి 5,000 రూపాయల చెక్కును మెమెంటోను అందజేశారు. మూడవ ర్యాంకు సాధించిన అత్తిలి పూజిత కి సంస్థ సభ్యురాలు కొవ్వూరి ప్రశాంతి 5,000 రూపాయల చెక్కును, మెమెంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, గర్ల్స్ హైస్కూల్, బాయ్స్ హైస్కూల్ చైర్మన్లు కోట సోమేశ్వరరావు, నందం సత్యనారాయణ పాల్గొన్నారు.

# అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తే వేగంగా అభివృద్ధి

**దిశా సమావేశంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**





**జగ్గయ్యపేట, జూన్ 24 మనం న్యూస్ :** అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగాలంటే అన్ని శాఖలు సమన్వయం అవసరమని జగ్గయపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సూచించారు. మంగళవారం ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన దిశా (జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ) సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఎన్టీఆర్ జిల్లా పార్లమెంట్ సభ్యులు మరియు దిశా చైర్ పర్సన్ కేశినేని శివనాథ్ (చిన్ని) అధ్యక్షత వహించగా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు దిశా మెంబర్ సెక్రటరీ అయిన లక్ష్మీ షా సమీక్ష సమావేశాన్ని అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి మరియు అమలును సమీక్షించడం జరిగింది. సమావేశంలో జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ విషయాలను ప్రస్తావించారు. అమృత్ 2.0 పథకం ద్వారా తాగునీటి సరఫరా మెరుగుదల, స్మార్ట్ సిటీ అభివృద్ధి కార్యక్రమాల పురోగతి మరియు ప్రణాళికలు. అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగేందుకు సంబంధిత శాఖల సమన్వయం అవసరమని ఆయన సూచించారు. ఈ సమావేశానికి జగ్గయ్యపేట మునిసిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మునిసిపల్ కమిషనర్ డి. తులసి వెంకట కృష్ణరావు హాజరై, పట్టణాభివృద్ధి కార్యక్రమాలపై నివేదికను సమర్పించారు.

# వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు

**ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు**



**జగ్గయ్యపేట జూన్ 24 మనం న్యూస్ :** వాహనాలు నడిపేటప్పుడు నిబంధనలు పాటించకపోతే కేసులునమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్లో తన సిబ్బందితో కలిసి ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాసరావు వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వారిని అలానే ఒకే వాహనంపై ముగ్గురు వెళ్తున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై ముగ్గురు కలిసి ప్రయాణం చేస్తే కేసు నమోదు చేస్తామన్నారు. ద్విచక్ర వాహనాలను లైసెన్సు లేకుండా నడిపిన మైనర్లు డ్రైవ్ చేసిన వాహనాలకు తగిన డాక్యుమెంట్స్ లేకున్న చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనాలపై రాష్ డ్రైవింగ్ చేసే వారిని ఊపేక్షించమని,లైసెన్స్ లేకుండా మైనార్టీ తీరకుండా వాహనాలు నడిపితే వాహనాన్ని సీజ్ చేస్తామని చర్యలు తప్పవని అన్నారు. ఈ సందర్భంగా పలువురు మైనర్ల కు కౌన్సిలింగ్ ఇచ్చి వారి పెద్దలను పిలిపించి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సోనీ ఇండియా నుంచి రెండవ తరం ఆల్ఫా 1 2 ఫుల్-ఫ్రేమ్ కెమెరా




**గాంధీనగర్ జూన్ 24 మనం న్యూస్:** సోనీ ఇండియా తమ రెండవ తరం ఆల్ఫా 1 2ని విడుదల చేసింది. ఇది సోనీ తాజా ఏఐ ప్రాసెసింగ్ యూనిట్ తో శక్తివంతమైన కొత్త ఫ్లాగ్‌షిప్ పూర్తి-ఫ్రేమ్ మిర్రర్‌లెస్ ఇంటర్‌ఛేంజ్ లెన్స్ కెమెరా. ఈ కెమెరా సుమారుగా ప్రభావవంతమైన 50.1 ఎంపి (మెగాపిక్సెల్) రిజల్యూషన్ సెన్సార్, ఏఎఫ్, ఏఈ ట్రాకింగ్‌తో 30 ఎఫ్పీఎస్ వరకు బ్లాక్‌అవుట్-ఫ్రీ నిరంతర షూటింగ్, యాంటీ-డిస్టోర్షన్ షట్టర్, మిడ్-టు-హై సెన్సిటివిటీల వద్ద మెరుగైన ఇమేజ్ క్లారిటీని కలిగి ఉంది. అధునాతన ఏఐ ఆధారిత సబ్జెక్ట్ రికగ్నిషన్ పనితీరు, అనేక రకాల సబ్జెక్ట్‌లను గుర్తించగల కొత్త ఆటో మోడ్‌తో సహా పలు ఫీచర్లను ఏఐ ప్రాసెసింగ్ యూనిట్ తెస్తుంది. ఒక సెకను వరకు ప్రీ-క్యాప్చర్, మెరుగైన, ఆకర్షణీయమైన డిజైన్ ఉన్నాయి. ఈ కెమెరా వివిధ ప్రొఫెషనల్ దృశ్యాలలో ఉపయోగించటానికి అనువుగా సుమారు 743 గ్రాముల బరువును కలిగి ఉంటుంది.

# ర్యాలీ జగన్మోహని కేశవస్వామి నిత్యాన్నదాన పథకానికి 10,116/- విరాళం




**ఆత్రేయపురం జూన్ 24 మనం న్యూస్ :** ప్రసిద్ధ పుణ్య క్షేత్రంగా విరాజిల్లితున్న ర్యాలీ శ్రీ జగన్మోహని కేశవ స్వామి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదానం పథకానికి భక్తుల నుండి విరాళాలు వెలువెత్తుతున్నాయి. విశాఖపట్నం వాస్తవ్యులు, ప్రతాప సాయి శంకర్, పద్మ హేమమాలిని దంపతులు మంగళవారం ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ & గోపాల స్వామి వారిని దర్శించుకొని శ్రీ స్వామి వారి అన్నదాన పథకమునకు రూ.10,116/- లు విరాళంగా సమర్పించియున్నారు. దాతలకు శ్రీ స్వామి వారి ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించారు.

# యానాల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవినేని అవినాష్

**జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు.**

**నందిగామ ఇన్చార్జి మొండితోక జగన్మోహన్రావు**



**జగ్గయ్యపేట జూన్ 24 మనం న్యూస్ :** అనిగండ్లపాడు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యానాల సురేష్ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ నందిగామ నియోజకవర్గ ఇన్చార్జ్ మొండితోక జగన్మోహన్రావు ,జగ్గయ్యపేట నియోజకవర్గం ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు నేతలు కార్యకర్తలు అభిమానులతో కలిసి పరామర్శించారు. జగ్గయ్యపేట నియోజకవర్గం పెనుగంచిప్రోలు మండలం అనిగండ్లపాడు గ్రామ పార్టీ అధ్యక్షులు యానాల సురేష్ ఇటీవల మృతి చెందారు.ఈ సందర్భంగా మంగళవారం అన్ని గంటలపాడు గ్రామానికివిచ్చేసిన నేతలు సురేష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా దేవినేని అవినాష్ నేతలు మాట్లాడుతూ యానాల సురేష్ మృతి బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీఅధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న), జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ, రాష్ట్ర ఎంపీపీ సంఘాల అధ్యక్షులు మార్కపుడి గాంధీ, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, పెనుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, జగ్గయ్యపేట మండలం పార్టీ అధ్యక్షులు బూడిద నర్సింహారావు. జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు, పార్టీలో వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న మద్యం సిండికేట్ మాఫియా

అనధికార పర్మిట్ రూమ్ లతో బార్లుగా మార్చి లూజ్ అమ్మకాలు జరుపుతున్న చర్యలు సూన్యం.

రాత్రి 10గంటలకు షాప్ ముసివేసిన తరువాత షాప్ ప్రక్కనే అనధికారికంగా జోరుగా అమ్మకాలు.

గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాప్ ల నిర్వహణ.

బెల్ట్ షాప్ వద్ద ఎంఆర్పి కి అదనంగా 30/- నుండి 50/- రూపాయలు చెల్లించాల్సిందే.

99/-రూ క్వాటర్ బాటిల్ కావాలా అయితే బెల్ట్ షాప్ కి వెళ్లాల్సిందే.

మామూళ్ళ మత్తులో ఎక్సైజ్ శాఖ అధికారులు.





**రావులపాలెం జూన్ 23 మనం న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా తీసుకొచ్చిన మద్యం పాలసీని, సిండికెట్ మాఫియా (అధికార, విపక్ష) నేతలు కలిసి నీరుకారేలా చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో ఎక్కడ కూడా బెల్ట్ షాప్లను ప్రోత్సాహించవద్దని పదే పదే చెబుతుంటే అయన మాటను పెడచెవిన పెట్టేసారు. కొత్తపేట నియోజకవర్గం కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో ఏర్పాటు చెసిన షాపులను సిడికెట్ గా ఏర్పాటు చేసి గ్రామాల్లో షాప్ లు ఎక్కడా ఏర్పాటు చెయ్యకుండా మండల ప్రధాన కేంద్రాల్లో కొత్తపేటలో, రావులపాలెంలో, ఆత్రేయపురంలో షాప్ లన్ని ప్రక్క ప్రక్కన ఏర్పాటు చేసి గ్రామాల్లో గవర్నమెంట్ నిర్ణయించిన ధరలకు అదనంగా ప్రధాన షాపుల వద్ద ఎంఆర్పిపై 10/-రూపాయలు అదనంగా వసూళ్లు చేస్తున్నారని సామాన్య ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో లైసెన్స్ల షాపుల యజమానులు తమ సొంత మనుషులతో గ్రామాల్లో బెల్ట్ షాప్ లు తెరిపించి గ్రామాల్లో ప్రతీ వీధిలో బెల్ట్ షాప్ లు నడిపిస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారు. తక్కువ ధరకే క్వార్టర్ బాటిల్ (99/- రూపాయలు) కేవలం బెల్ట్ షాపులు ద్వారానే విక్రయిస్తున్నారని అక్కడ 99/- రూపాయల బాటిల్ 150/- రూపాయలకు విక్రయిస్తున్నారని మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక లిక్కర్ షాపుల నుంచి పెద్దమొత్తంలో మద్యం తెచ్చి, వీదుల్లో బెల్ట్ షాపుల ద్వారా విస్తృతంగా విక్రయిస్తున్నారు. బెల్ట్ షాప్ వద్ద క్వాటర్ బాటిల్ కొనాలంటే ఎంఆర్పి పై 40/- నుండి 50/- రూపాయలు వసూల్ చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. కొత్తపేట నియోజకవర్గం లో వైన్ షాప్ లు రాత్రి 10 గంటలకు ముగించాల్సి ఉండగా అదనంగా గంటలు తరబడి నడపడాన్ని గమనించిన స్పెషల్ స్క్వాడ్ విజయవాడ వారు స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులను మందలించినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పై సర్వత్రా అనుమానాలు వస్తున్నాయి. బెల్ట్ షాప్ లపైన, పర్మిట్ రూములపైన వార్త పత్రికల్లో అనేక వార్తలు వస్తున్నప్పటికి సంబంధిత ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలు వస్తున్నాయి. ప్రభుత్వం మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పినా, క్షేత్రస్థాయిలో అమలు పూర్తిగా ఫెయిల్ అయిందనే చెప్పాలి. లైసెన్స్ షాపుల నియంత్రణ లేకపోవడం, బెల్ట్ షాపుల నిరోధక చర్యలలో అసమర్థత కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందని, లైసెన్స్ షాపుల వద్ద కూడా లూజ్ అమ్మకాలను ప్రోత్సాహస్తున్న షాపులపై చర్యలు తీసుకోకుండా, వారికి వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక ప్రజలు, సామాజిక సంఘాలు కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందని, లిక్కర్ మాఫియాను నియంత్రించడం, గ్రామాల్లో మద్యం విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోవడం ప్రస్తుతం అత్యవసరంగా మారింది. ఇదే విధానం కొనసాగితే రాజకీయ పరంగా ఇబ్బందులు ఎదురౌతాయని సామాన్య కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి గ్రామాల్లో వీధి, వీధి లో వెలసిన బెల్ట్ షాపులపైన, అనదికార పర్మిట్ రూములపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# కిడ్నీ బాధితుడి కి ఆర్థిక సాయం చేసిన గౌడ సంఘ నేతలు





**కైకలూరు,జూన్ 24,మనం న్యూస్ :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న చందాన కిడ్నీ సమస్యతో బాధపడుతున్న కలిదిండి మండలం ఎస్ఆర్పి అగ్రహారం గ్రామానికి చెందిన గూడవల్లి శ్రీనివాసరావు కుమారుడు నితిన్ కుమార్ కి కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం ఆర్థిక సహాయం చేసి అండగా నిలిచింది. నితిన్ కుమార్ (22) ని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పోసిన చెంచు రామారావు,బొర్రా చలమయ్యలు చేతుల మీదగా కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం తరపున రూ 1 లక్షా 35 వేలు ఆర్థిక సహాయం కలిదిండి పట్టణంలో మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నితిన్ కుమార్ (22)కు జన్యుపరమైన ఇబ్బంది వల్ల లివర్, కిడ్నీలు ఫెయిల్ అయ్యాయని, వైద్యులను సంప్రదించగా లివర్, కిడ్నీ ఆపరేషన్ చేయాలని దానికి సుమారు రూ 70 లక్షలు ఖర్చు అవుతుందని చెప్పారు. నితిన్ కు బాల్యం నుండి ఈ సమస్య ఉండగా 2 ఏళ్ల క్రితం వివాహం జరిగిందని,తండ్రి శ్రీనివాసరావు ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తూ ఇప్పటివరకు వైద్యం నిమిత్తం రూ 10 లక్షల వరకు ఖర్చు చేశారన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన కిడ్నీ బాధితుడు నితిన్ కు వైద్యం నిమిత్తం ఆర్థిక సాయం చేయడానికి దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం మనందరి బాధ్యతని గుర్తు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ నాయకులు పరసా ఏడుకొండలు, కైకలూరు నియోజకవర్గం గౌడ సంఘం అధ్యక్షులు పోలగాని నాగరాజు, కలిదిండి మండల అధ్యక్షులు కట్టా పాండురంగరావు,బొర్రా సత్యనారాయణ, మారగాని గణపతి,సత్యనారాయణ, వెంకట్, నాగబాబు తదితరులు అందజేసిన వారిలో ఉన్నారు.

## సర్వేలలో మానసిక వత్తిడికి గురిచేస్తున్నారు

### అధికారులకు వినతి పత్రం అందించిన సచివాలయ ఉద్యోగులు



**హనుమాన్ జంక్షన్ : జూన్ 24 మనం న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు ట్రాన్స్ఫర్స్ విషయంలో స్థానిక మండలాల్లో ఒక సచివాలయం నుంచి వేరే సచివాలయంకు ట్రాన్స్ఫర్స్ బదిలీలు చేసేది లేదని జిఓ నెం..5 లో ఉన్న విషయాన్ని సవరించి స్థానిక మండలాల్లో ట్రాన్స్ఫర్స్ కు అవకాశం కల్పించాలని బాపులపాడు మండలంలోని సచివాలయ ఉద్యోగులు మంగళవారం ఎం డి ఓ , కు తాసిల్దార్ కు వినతి పత్రాలు అందజేశారు.అలాగే రేషనలైజేషన్ లో మిగులు ఉద్యోగులను ఏం చేస్తారు అనే విషయమై స్పష్టత లేకుండా రేషనలైజేషన్ ను చెయ్యడం సరి కాదని, 5 సంవత్సరాలుగా ఉద్యోగులకు రావలసిన నోషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రమోషన్లు తక్షణమే కల్పించాలని, వేళాపాళా లేని పనివేళలతో సర్వేలతో ఉద్యోగులను మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని వినతి పత్రం లో పేర్కొన్నారు. పై విషయాలన్నీ మండల పరిషత్ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్ కు తెలియ చెయ్యాలని బాపులపాడు మండల సచివాలయ ఉద్యోగులు అధికారులకు ఇచ్చిన వినతిపత్రం లో పేర్కొన్నారు.

## విజయవంతంగా ఫిక్కీ బి2బి సమావేశాలు



**గాంధీనగర్ జూన్ 24 మనం న్యూస్:** యుఏఈలోని షార్జా ప్రభుత్వ షార్జా ఎయిర్పోర్ట్ ఇంటర్నేషనల్ ఫ్రీ జోన్ (సైఫ్ జోన్) భాగస్వామ్యంతో, భారత వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య (ఫిక్కీ), యుఏఈ ద్వారా ప్రపంచ మార్కెట్లలోకి భారతీయ వ్యాపారాలు విస్తరించడంలో సహాయపడే లక్ష్యంతో విజయవాడలో ప్రత్యేక బి2బి సమావేశాల శ్రేణిని విజయవంతంగా నిర్వహించింది. ఈ సమావేశాలు విస్తృత శ్రేణిలో మధ్యప్రాచ్య, ఆఫ్రికా, మధ్య ఆసియా, రష్యాలో వాణిజ్యం, వ్యాపార అవకాశాలను గురించి అవగాహన అందించాయి. ప్రపంచ మార్కెట్లలో వ్యాపారాలను విస్తరించడంతో పాటుగా ఎగుమతులు, ఇరు దేశాల నడుమ కార్యకలాపాలను పెంచడానికి భారతదేశం-యుఏఈ సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (సెపా) ను ఉపయోగించడంపై కూడా వారు మార్గదర్శకత్వం అందించారు. ప్రపంచ వ్యాప్తంగా కార్యకలాపాలను విస్తరించడానికి భారతదేశం-యుఏఈ సేపా యొక్క ప్రయోజనాలను ఉపయోగించుకోవడానికి సరైన వేదికగా ఈ కార్యక్రమానికి మంచి స్పందన లభించింది.

## భారీ శబ్దాలతో బెంబేలెత్తిపోతున్న ప్రజలు.

### భారీగా ఎగిసి పడిన నీటి జలాలు



**యు. కొత్తపల్లి జూన్ 24 (మనం న్యూస్) :** భూమి లోపల పరిశీలన కోసం ఒక కార్పొరేట్ కంపెనీకి చెందినవారు వచ్చి సాయిల్ టెస్టింగ్ చేయడంతో చిన్న సన్న గారి రైతుల భూములు నాశనం అయిపోతున్నాయి అధికారుల వద్ద మొరపెట్టుకుంటున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు యు కొత్తపల్లి మండలంలో ప్రజలు గత రెండు రోజులుగా బెంబేలెత్తిపోతు న్నారు.కొత్తపల్లి, వాకతిప్ప పాత ఇసుకపల్లి ఉప్పరగూడెం గ్రామ శివారు పొలాల్లో కొంతమంది వ్యక్తులు కొన్ని పరికరాలతో భూమి మట్టి నమూనా చేస్తున్నారు. సుమారుగా 100 అడుగులు భూమి కిందకి పరికరాలు పంపి పరిశీలన చేస్తున్నారు.ఇలా పంపిన పది నిమిషాలకు ఒక్కసారిగా భారీ శబ్దంతో భూమి అంతా అదిరి ఆ ప్రాంతమంతా మట్టి నీళ్లతో కొబ్బరి చెట్టు పైబడి లెగుస్తున్నది..ఈ శబ్దానికి చుట్టుపక్కల ఉన్న గ్రామ ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు.రాత్రి పగలు తేడా లేకుండా ఇలా చేయడంతో హార్ట్ పేషెంట్లు' చిన్నపిల్లలు హడలెత్తిపోతు న్నారని ప్రజలు చెబుతున్నారు. ఈ పరిశీలనకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినప్పటికీ ప్రజలకు ముందుగా అవగాహన కల్పించి ఈ పనులు మొదలు పెడితే బాగుంటుందని పలువురు కోరుతున్నారు.బాంబు పేలుళ్ల భూకంపాలు, సునామీలు వచ్చే సమయంలో ఏవిధంగా ఉంటుందో అదే విధంగా శబ్దం వస్తుంద. దీనివల్ల హడలెత్తిపోతున్నామని ప్రజలు చెబుతున్నారు.

## పేద విద్యార్థినిని దత్తత తీసుకొన్న ఎన్నార్రై రమేష్

### చదువు పూర్తి అయ్యేవరకు మొత్తం బాధ్యతలు తాను తీసుకోనున్న రమేష్.



**అలమూరు జూన్ 24 మనం న్యూస్.** కటిక పేదరికం కుటుంబాలలో కూడా చదువుల తల్లులు పుడుతూ ఉంటారు. అటువంటి వారిని గుర్తించి దాతలు ఆదుకుంటూ ఉంటారు. అదే విధానం లో ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామానికి చెందిన కోమలి రమాదేవి విషయంలో ఈ అమ్మాయి చెముడులంక జిల్లా పరిషత్ హై స్కూల్లో పదో తరగతి పూర్తి చేసుకుంది. ఆ స్కూల్లో మొత్తం 220 మంది పదో తరగతి పరీక్షలు రాయిగా వారందరిలో 564 మార్కులు సాధించి రెండో స్థానంలో నిలిచింది. ఇన్ని మార్కులు సాదించిన ఆ కుటుంబంలో ఎంతో ఆనందం ఉంటుంది, కాని ఆ కుటుంబంలో అలా లేదు. ఎందుకంటే రమాదేవి తండ్రి భాల్యంలోనే మృతిచెందగా తల్లి వ్యవసాయ కూలి పనులకు వెళ్లి ఈ అమ్మాయిని ఇప్పటివరకు చదివించింది. ఈ అమ్మాయి చెల్లి మానసిక వ్యాధితో బాధపడుతుంది, ఆ కూలి పని డబ్బులతోనే మందులు కొనాలి ఇప్పటికి ఆ అమ్మాయికి దివ్యాంగుల పెన్షన్ కూడా మంజూరు కాలేదు అంటే మొత్తం దారిద్ర్యం ఆ కుటుంబాన్ని రౌండప్ చేసింది. అటువంటి పరిస్థిలలో చదువుకు స్వస్తి చెప్పి అమ్మతోపాటు పనికి వెళ్లడం తప్ప వేరే మార్గం లేదు అ అమ్మాయికి. అయితే రమాదేవి చదువుపై ఉన్న ఆసక్తితో పాలిటెక్నిక్ కు దరఖాస్తు చేయగా సూరంపాలెం ఆదిత్య కళాశాలలో డిప్లమో కంప్యూటర్ ఇంజనీరింగ్ ఉచిత సీటు లభించింది. అయినప్పటికీ కాలేజీ బస్సు కు రూ. 27 వేలు, పుస్తకాలు, యూనిఫామ్స్ కి రూ.25 వేలు ఖర్చు పెట్టే ఆర్థిక స్థోమత లేని పరిస్థితి, ఈ విషయం తెలుసుకున్న ఆ హైస్కూల్ పూర్వ విద్యార్థి దూలం శ్రీనివాస్ ఇటీవల రూ.10 వేలు ఆర్థిక సాయం చేశారు. అయితే లంక గ్రామాల్లో ఎన్నో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే మడికి గ్రామానికి చెందిన అమెరికాలో సాఫ్ట్ వేర్ ఇంజనీర్ అత్తిలి రమేష్ దృష్టికి ఈ విద్యార్థిని విషయం వెళ్ళగా, వెంటనే స్పందించి ఆ అమ్మాయి చదువు పూర్తయ్యే వరకు తాను బాధ్యతలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తన సోదరుడిని రమాదేవి ఇంటికి పంపించి చదువుకు కావాల్సిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమెరికా నుంచి వీడియో కాల్ ద్వారా రమేష్ ఆ అమ్మాయితో మాట్లాడి ఖర్చులు సంగతి నేను చూసుకుంటాను కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకుని కుటుంబానికి అండగా ఉండి ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఎంతో మంచి మనస్సుతో ఆదుకునే దాత ఆశయం నెరవేరితే ఆ కుటుంబానికే కాదు ఎందరికో ఎనలేని ఆనందం కలుగుతుందని స్థానికులు తెలిపారు.

## కొండ్రెడ్డి కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీ





**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 23 (మనం న్యూస్) :** జంగారెడ్డిగూడెం పట్టణంలోని ఫౌండేషన్ ప్లస్ ఉర్దూ పాఠశాల అభివృద్ధికి తాము అన్ని విధాలా సహకరిస్తామని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ తెలిపారు జంగారెడ్డిగూడెం పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో ఉన్న ఫౌండేషన్ ప్లస్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లను మంగళవారం అందజేశారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కిషోర్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఇటీవలే ఇద్దరు ఉపాధ్యాయులను నియమించడం జరిగిందన్నారు ఇంకా ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరగాల్సి ఉందన్నారు ఈ పాఠశాల అభివృద్ధికి తాము అన్ని విధాలా సహకరిస్తామని పేర్కొన్నారు అదేవిధంగా టిడిపి నాయకులు షేక్ ముస్తఫా మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థులకు కావలసిన అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. కావున ముస్లిం పిల్లలతో పాటుగా ముస్లిమేతర పిల్లలు కూడా ఈ పాఠశాలలో చేరాలని కోరారు. పరిమి సత్తిపండు మాట్లాడుతూ కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ఈ పాఠశాలలో పిల్లలకు విద్యా బోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు బిలాల్ మసీద్ అధ్యక్షులు షేక్ యాకూబ్ మాట్లాడుతూ తల్లికి వందనం పథకం ద్వారా ఎక్కువ మంది ముస్లిం పిల్లలకు లబ్ధి చేకూరిందన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుమ్మడి ప్రసాద్, షేక్ నజీర్, ఎండి రఫీ, సేలం, గోపి, గడ సుబ్రహ్మణ్యం, స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఎండి ముజాహిద్, ఉపాధ్యాయులు, ఎండి అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్ పార్టీ విస్తృస్తాయి సమావేశం జయప్రదం చేయాలి

### కైకలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ పిలుపు



**కైకలూరు, జూన్ 24, మనం న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజనాల రామ్మోహన్రావు పిలుపు మేరకు ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం ఏలూరు నేరెళ్ల రాజా కళ్యాణ మండపం అగ్రహారం నందు నిర్వహించనని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కైకలూరు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశం జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు మండల స్థాయి నియోజకవర్గ నాయకులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయవలసినదిగా జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు కోరారు.

## అధ్వానంగా బైనరు శివాలయం రహదారి

### స్పందించిన కమిషనర్ కేవీ వెంకటరమణ



**జంగారెడ్డిగూడెం రూరల్ జూన్ 23 (మనం న్యూస్) :** మున్సిపాలిటీ జంగారెడ్డిగూడెంబైనరు శివాలయనికి వెళ్ళే రహదారి అధ్వానంగా తయారయింది దీంతో భక్తులు ఆలయానికి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా వర్షాకాలం కావడంతో పరిస్థితి దయనీయంగా మారింది అదేవిధంగా డంపింగ్ యార్డ్ ఉండడంతో వ్యర్థాలు రోడ్లపై పడి అపరిశుభ్రంగా ఉంటుంది అన్నారు విషయాన్ని తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ కేవీ వెంకటరమణ బైనేరు డంపింగ్ యార్డ్ దగ్గరికి వెళ్లి ప్రజలకు అంతరాయం కలగకుండా చూడాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడం జరిగినది జెసిపి తో డంపింగ్ దగ్గర రోడ్లపై ఉన్న చెత్తను శుభ్రం చేసి శివాలయానికి వెళ్ళే భక్తులకి ఎటువంటి ఇబ్బంది కలగకూడదని త్వరలో శాశ్వత పరిష్కారంగా ఆలోచనచేస్తాము అని మున్సిపల్ కమిషనర్ కేవీ వెంకటరమణ తెలిపారు.

## నకిలీ మద్యం తయారీ దారుల గుట్టు రట్టు

### తయారీ మిషన్లు, స్పిరిట్ స్వాదినం, ఒకరి అరెస్ట్



**పాలకొల్లు, జూన్ 24, మనం ప్రతినిధి :** పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు పట్టణము లో మంగళవారం ఎక్సైజ్ పోలీసులు నకిలీ మద్యం తయారీ యూనిట్ పై దాడి చేసి స్వాదిన పర్చుకున్నారు. పశ్చిమ గోదావరి జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ బి. శ్రీలత మరియు ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్ వివరాలు వెల్లడించారు. స్థానిక శంభుని పేట లో నివాసం వుంటున్న పులి శీతల్ ఇంటిలో,స్పిరిట్ లో ప్రమాద కర ఎసెన్స్ కలిపి నకిలీ మద్యం తయారు చేస్తున్న నకిలీ మద్యం తయారీ యూనిట్ సీజ్ చేశారు. ఈ యూనిట్ నడుపుతున్న పులి శీతల్ ని అరెస్ట్ చేసి, రు. లక్ష విలువ చేసే 130 లీటర్ల స్పిరిట్ ని, మద్యం సీసాల కాప్పింగ్ మెషిన్ ని, ఖాళీ మద్యం సీసాలు, మూతలు, ఎసెన్స్ సీసాలు స్వాధీన పరచుకొన్నారు. ఈ దాడుల్లో ఏ ఈ ఎస్ లు అజయ్ సింగ్, ప్రసాద రెడ్డి, సి ఐ కల్యాణ చక్రవర్తి, పాలకొల్లు సిఐ మద్దాలా శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో రాజీమార్గమే రాజమార్గం

### మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ వి వి ఎస్ వి లక్ష్మి వెల్లడి

**కైకలూరు, జూన్ 24,మనం న్యూస్ :** జాతీయ లోక్ అదాలత్ అనేది వివాదాలను పరిష్కరించడానికి ఒక వేదిక దీనిని జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ నిర్వహిస్తుంది. కోర్టులలో పెండింగ్లో ఉన్న అన్ని సివిల్ కేసులను లోక్ అదాల త్ పరిష్కరించుకోవాలి అని కైకలూరు మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ వి. వి. ఎస్. వి. లక్ష్మి ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా సమయాన్ని డబ్బును ఆదా చేసుకోవాలి అని రాజీమార్గం రాజమార్గం అన్నారు. కక్షలు కారుణ్యాలతో ఏమి సాధించలేం లోక్ అదాలతో ద్వారా సర్వత్ర న్యాయం జరుగుతుంది. రాజీ పడదగిన కేసులలో సివిల్ తగాదా ఆస్తి విభజన కుటుంబ పరమైన కేసులు రోడ్డు ప్రమాదాలు చిన్న చిన్న దొంగతనాలు వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు బ్యాంకు రికవరీ కేసులు ఇతర రాజి పడదగిన కేసులలో ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## యువత దేశ రక్షణకు పాటుపడాలి

### లాజిస్టిక్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్ జయంత్ దొర





**రాజమహేంద్రవరం, జూన్ 24, మనం న్యూస్ :** సామర్థ్యం, నైపుణ్యం ఉన్న నేటి యువత దేశ రక్షణ శాఖలో చేరి దేశ సేవ చేయాలని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లాజిస్టిక్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్ గా ఉద్యోగం పొందిన నగర యువకుడు కోటం శెట్టి జయంత్ దొర అన్నారు. ఇండియన్ ఎయిర్ఫోర్స్ లాజిస్టిక్ విభాగంలో ఫ్లయింగ్ ఆఫీసర్గా ఉద్యోగం పొందిన సందర్భంగా హాలో సందర్భంగా తన స్వగృహంలో మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జయంత్ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచి డిఫెన్స్ సర్వీస్ లో చేరాలని ఆకాంక్ష ఉండేదన్నారు. తన తండ్రి శ్రీనివాస దొర మిత్రుడు, రిటైర్డ్ కల్నల్ బొమ్మన సత్యనారాయణ సహకారంతో కోరుకొండ సైనిక్ స్కూల్లో తొమ్మిదో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదివినట్లు తెలిపారు. అనంతరం ఎన్డీఏ పరీక్ష రాసి మూడు సంవత్సరాల పాటు శిక్షణ తీసుకున్నానని, మరో సంవత్సరం సికింద్రాబాద్లోని ఎయిర్ ఫోర్సులో శిక్షణ తీసుకున్నట్లు తెలిపారు. నేటి యువత ఇంజనీరింగ్, మెడికల్ అంటూ ఆసక్తి చూపిస్తున్నారని, కానీ దేశ సేవతో కూడిన రక్షణ శాఖలో చేరాలని అన్నారు. సత్య నారాయణ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచి పిల్లలకు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కెరీర్ పట్ల ప్రోత్సాహం, ఆకారం అందించినట్లయితే యువత దేశ సేవలో ఉండవచ్చునన్నారు. జయంత్ కున్న ఆసక్తిని తాను ప్రోత్సహించాన ని ఈ స్థాయికి చేరుకోవడం గర్వకారణంగా ఉందన్నారు. ఈ సమావేశంలో తండ్రి శ్రీనివాస దొర, కుటుంబ సభ్యులు, అర్జురపు వాసు, జక్కంపూడి అర్జున తదితరులు పాల్గొన్నారు.

## 28 వ తేదీ శనివారం జాబ్ మేళా

### కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం, జూన్ 24 మనం ప్రతినిధి :** నిరుద్యోగులకు, ఉద్యోగా ర్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేం దుకు వివిధ కంపెనీలు ఒకే వేదికపైకి వచ్చి నిర్వ హించే ఉద్యోగ నియామక ప్రక్రియ జాబ్ మేళా ను సద్వి నియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ పిలుపునిచ్చారు మంగళ వారం స్థానిక కలెక్టరేట్ నందు జాబ్ మేళా ప్రచార పత్రికను ఆవిష్క రించారు. ఈనెల 28 వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా వికాస కేంద్రం, నైపుణ్యాభి వృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పి గన్నవరం మండల కేంద్రం గ్రేస్ డిగ్రీ కళాశాల నందు తాహ సిల్దార్ కార్యాలయం పక్కన సుమారు 10 కంపెనీల మానవ వనరుల అభివృద్ధి అధికారుల భాగస్వామ్యంతో జాబ్ మేళా నియోజ కవర్గ స్థాయిలో నిర్వహించ డం జరుగుతుందన్నారు. కావున నియోజకవర్గ పరిధిలో నిరుద్యోగ యువత యొక్క అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని జీవనోపా దులను పెంపొం దించుకోవా లన్నారు. 10 వ తరగతి నుండి పీజీ వరకు చదివిన వారికి వివిధ స్థాయిలలో ఉద్యో గాలు పొందే వెసులు బాటు ఉందన్నారు. విద్యార్హత ధ్రువపత్రాలు పరిశీలన అనంతరం ఎటువంటి పరీక్షలు, రిజిస్ట్రేషన్ ఫీజులు లేకుండానే కంపెనీల ప్రతి నిధులు అక్కడిక క్కడే అభ్యర్థులకు ముఖాముఖి ఇంటర్వ్యూ చేసి, ఎంపికైన వారికి నియమాకపు ఉత్తర్వులు జారీ చేస్తారన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాలు వెతుక్కోలేని వారికి, ఒకే చోట అనేక అవకాశాలను పొంద దానికి ఇదొక చక్కటి వేదిక న్నారు.అర్హులైన అభ్య ర్థులను గుర్తించి, వారికి ఉద్యోగాలు కల్పించడం, నిరుద్యోగ యువతకు సరైన మార్గ నిర్దేశం చేస్తూ కంపె నీలకు అవసరమైన మానవ వనరులను అందించడం జాబ్ మేళా లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, నైపు ణ్యాభివృద్ధి సంస్థ అధికారి హరిశేషు తదితరులు పాల్గొన్నారు.